# మన వేమూరు

## ఓర్వలేకనే జగన్‌పై విమర్శలు

చుండూరు(అమృతలూరు), న్యూస్‌లైన్: విశేష జనాదరణ కలిగిన వైఎస్ జగన్‌మోహనరెడ్డిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై విమర్శలు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు వజ్రాల వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం ఇంటూరులో విలేకరులతో మాట్లాడుతూ రైతులు, విద్యార్థులు, పేదలకు అండగా నిలుస్తున్న జగన్‌మోహనరెడ్డికి లభిస్తున్న ఆదరాభిమానాలు చూసి తట్టుకోలేక, యూపీఏ ప్రభుత్వం సీబీఐచే దాడులు చేయిస్తోందని ఆరోపించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను సక్రమంగా అమలుచేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో కొనసాగలేదన్నారు. ప్రజాకోర్టులో అంతిమ తీర్పు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరెడ్డి, సాంబిరెడ్డి, బి.రాజు పాల్గొన్నారు.

## సాయిమందిరంలో ప్రత్యేక పూజలు

భట్టిప్రోలు, న్యూస్‌లైన్: సాయిబాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక షిరిడీసాయి మందిరంలో బుధవారం స్వామివారి పాదుకలకు అభిషేకాలు నిర్వహించారు. అర్చకుడు చావలి రాంబాబు, అద్దేపల్లికి చెందిన పొనుగుపాటి వీరరాఘవులు దంపతులచే పూజలు చేయించారు. కోట వెంకట సుబ్బారావు, డీవీఆర్ మూర్తి, వెంకటశివవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు జూదరుల అరెస్ట్

# పల్లెవాసులకు 'టెలిమెడిసిన్' సేవలు

- చొరవచూపిన స్వచ్ఛందసంస్థ
- మూడుగ్రామాల్లో టెలిమెడిసిన్ సెంటర్లు
- 6న జువ్వలపాలెంలో ప్రారంభం

గుత్తావారిపాలెం(భట్టిప్రోలు) న్యూస్‌లైన్

సాంకేతిక పరిజ్ఞానంతో పల్లెప్రాంతవాసులకు ఆధునిక వైద్యసేవలను అందించేందుకు 'పరివర్తన' ఫౌండేషన్ శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రజలకు వైద్యపరీక్షలుచేసి, ఇంటర్నెట్ ద్వారా వైద్యుల సూచనలు అందించేందుకు ఈ ఫౌండేషన్, టెలిమెడిసిన్ సెంటర్లనుఏర్పాటుచేస్తోంది. తొలివిడతగా భట్టిప్రోలు మండలంలోని పెదపులివర్రు శివారు గుత్తావారిపాలెం, కొల్లూరు మండలంలోని జువ్వలపాలెం, పోతార్లంక గ్రామాల్లో వీటిని ఏర్పాటుచేయనునండగా, ఈనెల 6వ తేదీన జువ్వలపాలెంలో టెలిమెడిసిన్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు.

**సేవల విస్తృతిలో భాగంగా..** లంకగ్రామాలకు చెందిన ఉన్నత విద్యావంతులైన ఆరుగురు యువతీయువకులు 'పరివర్తన ఫౌండేషన్' పేరుతో సంఘటితమయ్యారు. 2009లో నెలకొల్పిన ఈసంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు సేవలందిస్తున్నారు. తమ సేవల విస్తరణలో భాగంగా టెలిమెడిసిన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు పరివర్తన ఫౌండేషన్ ప్రెసిడెంట్ మండవ హర్షవర్ధన్ బుధవారం విజయవాడ నుంచి ఫోన్‌ద్వారా 'న్యూస్‌లైన్'కు తెలిపారు. జువ్వలపాలెంలో టెలిమెడిసిన్ సెంటర్‌ను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ప్రారంభిస్తారని ఆయన వివరించారు.



ట్రయల్‌రన్‌లో భాగంగా రోగిని పరీక్షించి, సమస్యను ఆన్‌లైన్‌లో వివరిస్తున్న మేనేజర్ నాగరాజు, హర్షవర్ధన్ (ఇన్‌సెట్‌లో)

**రాష్ట్రంలోనే ప్రప్రథమంగా..** బిల్‌గేట్స్ ఫౌండేషన్ ద్వారా దేశంలోని ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఈ తరహా సెంటర్లు నడుస్తున్నాయని, మన రాష్ట్రంలో తొలిసారిగా 'పరివర్తన' ఆధ్వర్యంలో లంకగ్రామాల్లో ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం అమెరికాకు చెందిన విజినిటీ సంస్థ సహకారం తీసుకుంటున్నామన్నారు. ఒక్కో సెంటర్ ఏర్పాటుకు ₹2లక్షలు ఖర్చువుతోందన్నారు. ఇంటర్నెట్ టెక్నాలజీతో కంప్యూటర్ ద్వారా రోగిని పరీక్షించి వైద్యసేవలు అందిస్తామన్నారు. ప్రతి సెంటర్‌లో శిక్షణ పొందిన నర్సును నియమిస్తామన్నారు. బీపీ, ఈసీజీ, టెంపరేచర్, పల్స్‌బీట్ తదితర పరీక్షలను ఇక్కడ చేస్తారని, వీటి ఫలితాల ఆధారంగా విజయవాడలో ఉండే వైద్యులు, అవసరమైన సలహాలు అందిస్తారన్నారు. ప్రజల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా సేవాదృక్పథంతో ఈ ప్రాజెక్టును చేపట్టామని తెలిపారు. ఈవిధానంలో ప్రజలకు డబ్బు, సమయం ఆదా అవుతాయని వివరించారు.

# విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

మోటూరివారిపాలెం(భట్టిప్రోలు), న్యూస్‌లైన్

విద్యారంగ అభివృద్ధిపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఎఫెక్టింగ్ రియల్ ఛేంజ్ సంస్థ వ్యవస్థాపకుడు అలెక్స్(యుకె) పేర్కొన్నారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు పంచాయతీలోని మోటూరివారిపాలెంలో ₹36లక్షలతో నిర్మించనున్న స్కూల్ కమ్ హాస్పిటల్‌కు బుధవారం ఆయన శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా అలెక్స్ మాట్లాడుతూ విద్య ఎంత ముఖ్యమో వైద్యం కూడా అంత అవసరమన్నారు. పిల్లలు విద్యావంతులైనపుడే సమాజం



## ప్రమాదాల నివారణ ప్రతిడ్రైవర్ బాధ్యత

తెనాలి రూరల్, న్యూస్‌లైన్: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిడ్రైవర్ బాధ్యత అని జిల్లా రవాణా ఉపకమిషనర్ రఘునాథ్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతావారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక గడ్డిపాటి అంజయ్య కల్యాణమండపంలో ఆటో, లారీల డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యసేవించి వాహనాలు నడపడం ద్వారానే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. రోడ్డుప్రమాదాల్లో ఏటా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్షమంది ప్రాణాలు కోల్పోతుంటే, పదిలక్షల మంది వికలాంగులుగా మారుతున్నారన్నారు. ఈపరిస్థితిని నియంత్రించేందుకు వాహనచోదకులంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అర్బన్ సీఐ బి.నరసింహారావు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ